


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 17.09.2025 | సంపుటి : 2 | సంచిక :225 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Wednesday | 17.09.2025 | volume : 2 | Issue : 225 | Pages : 8 | Cost : 2/-



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఆఈఇ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి.



# 200 కోట్ల అక్రమాస్తులు!



- విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- 200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు
- 2కోట్ల నగదు పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** అవినీతి నిరోధక శాఖ చరిత్రలో సంచలనం. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అనిశా బృందాలు సోదాలు చేసిన క్రమంలో పెద్దఎత్తున నగదు లభ్యమైన ఉదంతం మంగళవారం చోటు చేసుకుంది. దక్షిణ డిస్కం అధికారి బినామీ ఇంట్లో ఏకంగా రూ.2 కోట్లకుపైగా నోట్లకట్టలు లభించడం కలకలం రేపింది.

- మిగతా 3వ పేజీలో

## సాగు చేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** పేద ప్రజలు దశాబ్దాలుగా సాగు చేసుకుం టున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై అటవీశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్‌లిలి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డీ.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సీ. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

- మిగతా 2వ పేజీలో



## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు

మాజీ సీఎస్ ఎస్.కె.జోషి పిటిషన్‌పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



02

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు



## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు

- గ్రూప్1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు.

- మిగతా 2వ పేజీలో



## రాజధాని కీలక ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబుల్

- డిసెంబరు నాటికి ప్రణాళిక..
- రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలి
- విద్యుత్‌పై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** వచ్చే రెండున్నరేళ్లలోగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని కీలక(కోర్ అర్బన్) ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబుల్(లైన్ల) నిర్మాణం పూర్తిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన విద్యుత్‌శాఖ పనితీరుపై సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూగర్భ విద్యుత్ లైన్ల విధానంపై పలు ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## జీఎస్టీ ప్రయోజనాలు ప్రజలకు చేరాలి



- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు.

- మిగతా 3వ పేజీలో

## రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కేటీఆర్ విమర్శలు

భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు.



03



02

## సమాజంలో మహిళల పాత్ర కీలకం

- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ

## నల్లగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

### బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

**నల్లగొండ,సెప్టెంబర్16:** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు.



మిగతా 3వ పేజీలో

## ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి



తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

03

# సాగు చేసుకుంటున్న రైతులకే పట్టాలు

- మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
- సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
- రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** పేద ప్రజలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళ వారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై అటవీశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్లిలి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డీ.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సీ. సువర్ణ, నల్గొండ కలెక్టర్ లిలిఇలా త్రిపాఠిలిలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచిస్తున్నాను. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. కానీ వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని కొంతమంది అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు" అని తెలిపారు. ఈ అంశంపై రెవెన్యూ మరియు అటవీశాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించామని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నంబర్లను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మొత్తం 23 వేల ఎకరాల్లో సర్వే నిర్వహించగా, అందులో 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించారు. ఇందులో 8 వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4,037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసుపుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేకాక, ఈ సర్వేలో లిలి2,936 ఎకరాలకు సంబంధించి 3,069 మంది వద్ద బోగస్ పాసుపుస్తకాలులిలి ఉన్నట్లు గుర్తించి, వాటిని రద్దు చేసినట్లు తెలిపారు. వీరికి "రైతు భరోసా", "రైతు బీమా" వంటి పథకాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సర్వేలో భాగంగా 7 వేల ఎకరాలు అటవీ భూమిగా గుర్తించామని, వాటికి సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



## అంధ విద్యార్థులకు వాయిద్య పరికరాలు అందచేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

### పోస్టర్ను విడుదల చేసిన దిల్రాజు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్కు పంపించాలని ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ను దిల్రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం

- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా.. విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు- చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన దినోత్సవం

### పబ్లిక్ గార్డెన్లో జెండా ఎగురేయనున్న సిఎం

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెఎన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వరరావు, మహబూబ్నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి
- కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** బయ్యా రం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమా రస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావే శం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చిం చారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభు త్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం గా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిం దని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గను లు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

- తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల సమావేశంలో తుమ్మల

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 :** రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేందప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్ను రేషనలైజ్ చేసి రేట్లు- తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



## అంగప్రదక్షిణం బుకింగ్లో మార్పులు

### లక్కీడిప్ విధానం తీసుకొచ్చిన టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 16 :** అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టిటిడి మార్పులు చేపట్టింది. లక్కీడిప్ ద్వారాఎన్నికైన వారిక మాత్రమే టోకెన్లు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ స్థానంలో.. లక్కీ డిప్ విధానాన్ని అమలు చేయనున్నారు. టోకెన్లు 3 నెలల ముందుగానే ఆన్లైన్లో లక్కీడిప్ సిస్టమ్ ద్వారా విడుదలవుతాయి. డిసెంబరు నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబరు 18 నుంచి 20వ తేదీ వరకు లక్కీడిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లక్కీడిప్ ద్వారా ఎంపికైన భక్తులకు ఈ టోకెన్లు కేటాయిస్తారు. శుక్రవారాలు మినహా ప్రతిరోజు 750 టోకెన్లు, శనివారాల్లో 500 టోకెన్లు జారీ చేయనున్నట్టు- తితిదే తెలిపింది. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు గడువు 90 రోజులకు బదులు 180 రోజులుగా నిర్ణయించారు. ఈ మార్పును గమనించి అంగప్రదక్షిణ టోకెన్లు బుక్ చేసుకోవాలని భక్తులకు తితిదే అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సంచిలో మహిళ మృతదేహం



**హైదరాబాద్ :** చర్లపల్లి రైల్వేస్టేషన్ గోడ వద్ద సంచిలో మహిళ మృతదేహం కలకలం రేపింది. కేసు నమోదు చేసిన పోలీసులు పరిసరాల్లోని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. నిన్న ఉదయం 11.45 గంటలకు మృతదేహాన్ని ఓ వ్యక్తి ఆటోలో తీసుకొచ్చి పడేసినట్టు పోలీసులకు సమాచారం అందింది. బిహార్కు వెళ్లే రైలు కోసం నిన్న భారీగా ప్రయాణికులు స్టేషన్ సమీపంలో వేచి ఉన్నారు.. అదే సమయంలో ఆటోలో అక్కడికి వచ్చిన వ్యక్తి మూటను వదిలి వెళ్లినట్టు గుర్తించారు. బిహార్కు వెళ్లే రైలు ఆలస్యంగా రావడంతో ఈరోజు మధ్యాహ్నం వరకు కూడా ప్రయాణికులు అక్కడే ఉన్నారు. ప్రయాణికులంతా వెళ్లిపోయిన తర్వాత అక్కడ మూట ఉండటాన్ని స్థానికంగా ఉన్న ఆటో డ్రైవర్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన మహిళ వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఘటనపై చర్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్యం వికటించి యువతి మృతి

**నాచారం:** వైద్యం వికటించి ఓ యువతి మృతి చెందిన ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన రేణిగుంట శైలజ (20) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ నెల 13న చికిత్స నిమిత్తం మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం నాచారంలోని ఓ ఆసుపత్రిలో చేరారు. 14వ తేదీ శస్త్రచికిత్స చేయగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. నాచారంలోని ఆస్పత్రి తీరు వల్లే శైలజ మృతి చెందిందని బంధువులు ఆరోపించి ఆందోళన చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రుద్వీర్ కుమార్ తెలిపారు.

## కేంద్ర మంత్రి ఫొటోతో సైబర్ మోసం..



**హైదరాబాద్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫొటో పెట్టి ఓ వృద్ధుడిని మోసం చేశారు సైబర్ నేరగాళ్లు. హైదరాబాద్కు చెందిన 68 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ.14.35 లక్షలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. 'పెట్టుబడి పెట్టండి అధిక లాభాలు' వస్తాయంటూ ఫేస్బుక్లో పెట్టిన పోస్టుకు సంతోష్నగర్కు చెందిన బాధితుడు ఆకర్షితుడయ్యారు. కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ ఫొటో ఉండటంతో నమ్మి.. లింక్ క్లిక్ చేశాడు. తొలుత మెటల్ ట్రేడింగ్లో రూ.12,600 పెట్టుబడి పెట్టిన బాధితుడు.. లాభాలు చూపించడంతో విడతలవారీగా రూ.14.35 లక్షలు పెట్టుబడి పెట్టాడు. లాభాలు ఇవ్వకపోగా.. మరో రూ.8 లక్షలు కడితే మొత్తం డబ్బు రిలీజ్ చేస్తామని చెప్పడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

- గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడటం సరికాదు
- మీడియో సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే, "కోట్ల రూపాయలు పెట్టి కొన్నారు" అంటూ అభాండాలు వేస్తున్నారని వాపోయారు. "రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారు" అని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లలు ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన అవసరం ఉండేదా? అని ప్రశ్నించారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కొందరు, వాటిని రద్దు చేయకూడదని మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు వీడియో సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని, కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఆరోపణలు చేసే వారు వాటిని నిరూపించాలన్నారు.




**అప్పులు చేసి మా పిల్లలను కష్టపడి చదివించాం**

"అప్పులు చేసి, ఓ పూట తిని, మరో పూట తినకుండా మా పిల్లలను కష్టపడి చదివించాం. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు" అని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. "అంతటి స్థోమత ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏముంది? పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారు. పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణ లపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియజేయాలని కోరారు" అని వారు చెప్పారు. "మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలి" అని తల్లిదండ్రులు కోరారు.

- "భర్త చనిపోవడంతో ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పని చేస్తున్నాను. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దు" అని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమయ్యారు.
- "ఎంతో కృషి, పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3 కోట్లు కాదు.. రూ.30 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రి పగలు తేడా లేకుండా కూలి పనులు చేసి చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండి" అని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన వ్యక్తం చేశారు.
- "రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే, రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు" అని 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.
- "ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరు? ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వచ్చిందా, కానీ గ్రూప్-1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటి?" అని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



## కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థిక సాయం

**సీఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహం అందించి, మళ్లీ నడిచే స్థితికి తీసుకురావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. 2024 నవంబర్ 2న, రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి తోసేయడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు, సీఎం సహాయనిధి ద్వారా చికిత్స కల్పించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసింది. ఈ నేపథ్యంలో, రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సీఎంను కలుసుకొని, తనను మళ్లీ నిలబెట్టినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా సీఎం సాయం పట్ల అభినందనలు తెలియజేశారు.

## రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

**పాక్‌తో క్రికెట్ ఆడడంపై కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** భారత రాజ్యాంగంపైనా, సుప్రీం కోర్టుపైనా బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. దీనిపై స్పందించిన కేటీఆర్, బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలోను, ఆత్మలోను నిజమైన జాతీయవాదమని స్పష్టం చేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదమని తెలిపారు. జాతీయవాదానికి మరియు దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని పేర్కొన్నారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడేందుకు బీజేపీ అంగీకరించడం వల్ల, ఆ పార్టీకి దేశభక్తిపై మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం, ఆ పార్టీ నకిలీ జాతీయవాదం మరియు కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యమని అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా, ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ "ఎక్స్" వేదికగా ఆరోపించారు.



### విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో
## ఏసీబీ సోదాలు

**భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.



### నల్లగొండ ఫోక్సో కోర్టు
## సంచలన తీర్పు

**బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు**

**నల్లగొండ, సెప్టెంబర్ 16 :** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ "విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా, వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాల్సిన అవసరం ఉంది. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 5వేల కోట్ల రూపాయల నష్టం వచ్చినా, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం," అని అన్నారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. "షోరూమ్‌ల ముందు కచ్చితంగా ధరల పట్టికలు ఉంచాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై సరైన అవగాహన కలుగుతుంది," అని తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైనా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, అవి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, తాము తక్షణమే స్పందిస్తామని భరోసా ఇచ్చారు. "ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి, జీఎస్టీ సవరణ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలి," అని ఆయన కోరారు.

### ఏపీలో 24 నుంచి
## దసరా సెలవులు

**అమరావతి, సెప్టెంబర్ 16 :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా అతి పెద్ద పండగ కావడంతో ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సెలవుల కోసం స్కూల్ విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు. ఇటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజులపాటు పండగ సెలవులిచ్చారు. వచ్చే నెల 4న స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నాయి. పెద్ద మొత్తంలో సెలవులు ఉండటంతో హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు తమ సొంతూళ్లకు వెళ్లనున్నారు.

## పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

**ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితుల య్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్ఎంఆర్ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.



## పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

- మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం
- తెలంగాణ మీడియో అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య కలిగిన దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేస్తూ, వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నాయని తెలంగాణ మీడియో అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాంపల్లిలోని తెలంగాణ వీడియో అకాడమీ ఆడిటోరియంలో "హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్" అంశాలపై తెలంగాణ మీడియో అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా వర్క్‌షాప్ నిర్వహించాయి. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలోని అత్యంత దుర్బల వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్‌లో ఉన్నారని చెప్పారు. వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తుల పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అలాంటి బాధితులను గుర్తించి వీడియో ప్రతినిధులు ప్రజలకు అవగాహన కలిగించే రీతిలో రిపోర్టింగ్ చేయాలని ఆయన సూచించారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని చెప్పి, ముందుగానే డబ్బుల ఆశ చూపి, వడ్డీతో అప్పులు పెడతారని, ఆర్థిక బంధనంలోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. వారు మనుషుల్లా కాకుండా వస్తువుల్లా చూస్తూ, కించపరిచే ధోరణితో వ్యవహరిస్తున్నారని, వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారని చెప్పారు. కొన్ని కుటుంబాలు దశాబ్దాలుగా తరతరాలుగా బంధిత శ్రమను అనుభవిస్తున్నాయని, వారికి విముక్తి కలిగించే బాధ్యత వీడియో అకాడమీపై ఉందని స్పష్టం చేశారు. మరణించిన కార్మికుల అప్పులను వారి పిల్లలు, తోబుట్టువులు, తల్లిదండ్రులపై బదిలీ చేస్తూ మరింత వేదిస్తున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. గృహపని మరియు నిర్మాణ రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో వెళ్లి అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఎన్జీవో బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన ఆధారాలను సేకరించడం, బాధితులను విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకరించడం ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తోందని వివరించారు.




### మెట్రో సెక్యూరిటీ గార్డులుగా
## ట్రాన్స్‌జెండర్లు

**20మందికి నియామక పత్రాలు అందచేత**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.



### ఇంకా 2లక్షల టన్నుల
## యూరియా ఇవ్వండి

**కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968 లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం. కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# విమోచన అంటేనే పాలకుల్లో వణుకు!



తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరి వారు ఇష్టం వచ్చినట్లు జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లాభం పొందాలన్న భావనతో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లలో కేవలం లిలిసమైక్యతా దినోత్సవంలిలి పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నాయి. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బీజేపీ, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయన్నది విమోచన దినోత్సవం ఒక ఉదాహరణ. ఇకపోతే, ఏదో రకంగా అటు కేంద్రం, ఇటు రాష్ట్రం వేర్వేరుగా వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పని లేదు. నిజాం రాజరికం కనుమరుగవుతూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికంగా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్ణాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరుపుతారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయం తీసుకోవడంతో, నాటి తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు.

ఈ యేడూ యధావిధిగానే బీజేపీ తనవంతుగా కార్యక్రమాన్ని చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడూ అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జెండా వందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్‌లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని చెబుతున్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గుర్తు చేస్తోంది బీజేపీ. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చిన నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీ గోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం అన్న నినాదంతో బీజేపీ ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడూ కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనోత్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన, ప్రాణాలను పోగొట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వం త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లా ఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తరువాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకురావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేకపోవడానికి పూర్తిగా రాజకీయ దివాళా కోరుతనం తప్ప మరొకటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికావు.

ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదాలు, విమర్శలు సాగుతుంటాయి. అయినా తెలంగాణలో విమోచనోత్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్ప మరొకటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్రమైనప్పటికీ, నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవ తీసుకుని, హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలన నుండి ప్రజలకు విమోచనం లభించింది. నిజానికి రజాకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారు గానీ, చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా యాభై వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండలు, మహిళలపై అత్యాచారాలు, పురుషుల హత్యలు వంటి ఘాతుకాలు చేశారు. దీనిని తెలియజేయడం ఏ మతానికైనా వ్యతిరేకంగా ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ ఇలాంటి అరాచకాలు జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణమవుతుంది. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచిపోగలము? బైరన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృత రూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పుడు, నిజాం – రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడ్డ చరిత్ర నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలి. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియజేయాలి. తెలంగాణ చరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటాల గురించి తెలుసుకోవాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు లభిస్తుంది.

# విమోచనపై మాటమార్చిన నేతలు

- తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం
- బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు




**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం, తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని విమర్శించారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని, సంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఉమ్మడి ఏపీ పాలకుల తీరులోనే కేసీఆర్ వ్యవహరించారని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తున్నారని, తెలంగాణ వ్యక్తిత్వంతో కాకుండా ఇతర అవసరాలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు, గతంలో ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలని రామచంద్రరావు సూచించారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. చివరికి కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకొచ్చారని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా కావడం బాధాకరమని, వాటి గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేయడం ద్వారా, నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్, మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఆయన దారిలోనే నడుస్తోందని తెలిపారు. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు, బంగారం, ధనం, ధాన్యం లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మల్‌లో, ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడిన రాంజీ గోండు, ఆయన అనుచరులను వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవాలన్న మనసు కనిపించలేదని విమర్శించారు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయని అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు క్రూరంగా హత్య చేసిన సంగతిని గుర్తుచేశారు. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరందరి కృషి వల్లే తెలంగాణ భారతదేశంలో విలీనమైందని, మన గడ్డపై త్రివర్ణపతాకం ఎగిరిందని, మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి, మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

- సామాన్యులకు సకాలంలో దక్కని దర్శనం
- విఐపీల సేవలో తరిస్తున్న పాలకవర్గం



**తిరుమల, సెప్టెంబర్ 16 :** ఎవరు అధికారంలోకి వచ్చినా, సామాన్య భక్తుల పేరుతో చెప్పి, విఐపీల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి – భక్తుడికి మధ్య టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపీలు రావడం, వారికోసం సమయం కేటాయించడం పరిపాటిగా మారిపోయింది. తిరుమలకు సంబంధించిన అనేక అంశాలను మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు, మాజీ ఈవోలు గతంలో లేవనెత్తిన విషయాలను పూర్తిగా మూలన పెట్టేశారు. రాజకీయ ప్రయోజనాల కోసమే గత టిడిపి ప్రభుత్వం సమస్యను తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలోనూ అదే జరిగింది. ఇప్పుడు మళ్లీ టిడిపి పాలనలోనూ అదే పునరావృతమవుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా, పక్కదారి పట్టించే విధంగా వ్యవహరించడం, ఒక రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరొకటి కాదని భక్తులు అభిప్రాయపడుతున్నారు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రంగస్థలంగా మారిపోవడం అవాంఛనీయమైన పరిణామం. ప్రజాసేవే పరమావధిగా ఏర్పడిన టిటిడి పాలక మండలి, తర్వాతి కాలంలో రాజకీయ నాయకులకు "ఆధ్యాత్మిక విడిది"గా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా కూడా వాటిని తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదను ఉపయోగించి పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. మానవ సేవే ముఖ్యమని చాటిచెప్పారు. జంతు సంపద, వృక్ష సంపద పరిరక్షణకు పర్యావరణ హిత చర్యలు చేపట్టారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్తును తర్వాత కాలంలో రద్దు చేయడం అన్యాయమని భావిస్తున్నారు. కోటానుకోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ, బంగారు, వజ్రాదుల్య ఆభరణాల నిర్వహణపై, ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న విషయాన్ని భక్తులకు తెలియజేయాల్సిన బాధ్యత ఉంది. కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే టిటిడిలో అవన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి? సరైన రీతిలో వెచ్చించబడుతున్నాయా? అనే సందేహాలకు సమాధానం లేకుండా పోయింది. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్నా, వారు స్వామివారి దర్శనానికే ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్ది, రోజుల తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతున్న సామాన్య భక్తుల ముందే, విఐపీలు స్వేచ్ఛగా, సులభంగా దర్శనం చేసి వెళుతున్నారు. ఈ పరిస్థితిని సరిదిద్దుకోవడం, టిటిడిలో పారదర్శకతను తీసుకురావడం ఇప్పుడు అత్యవసరం.



## భక్తుల డబ్బు.. కల్యాణ మండపాల నిర్మాణానికి కాదు : సుప్రీం

**న్యూఢిల్లీ :** దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కల్యాణ మండపాల నిర్మాణానికి కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ నిధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మదురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడులోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రంలోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన 'సుప్రీం' ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "కల్యాణ మండపాల ఏర్పాటు కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు. ఆలయ అభివృద్ధి వంటి వాటికోసం ఇస్తుంటారు. ఒక ఆలయ ప్రాంగణంలో పెళ్లి జరుగుతుంటే.. అక్కడ అసభ్యకరమైన పాటలు ప్లే చేస్తుంటే.. అది సరైనదేనా?" అని ప్రశ్నించింది. ఆ డబ్బును విద్య, వైద్యం వంటి దాతృత్వ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే బాగుంటుందని సూచించింది. తదుపరి విచారణను నవంబర్ 19కి వాయిదా వేసింది.

# కిమ్ తలచుకుంటే పేర్లకు కొదవా?

## ఐస్‌క్రీమ్ పేరును కూడా మార్చేసిన ఘనుడు!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 :** "రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా?" అన్నది సామెత. ఉత్తర కొరియా దీనికి అతీతం కాదు. ఎందుకంటే అక్కడి నియంత ఏది చెబితే అదే న్యాయం. అదే కఠిన చట్టం. అదే తుది మాట. ఇప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కి ఎందుకో ఐస్‌క్రీమ్ అంటే కోపం వచ్చింది. వెంటనే దాని పేరును మార్చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక నియంత్రణ పేరుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు పనిలో పనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అన్న పదం తెలిసినదే. కానీ కిమ్‌కు ఈ పేరు విదేశీ ప్రభావంను సూచించేదిగా అనిపించింది. అందుకే ఉత్తర కొరియా భాషలో దీనిని 'ఎసుకిమో'గా మార్చారు. లేకపోతే 'ఇయోరియెంబో సెంగి'గా పిలవాలన్న మినహాయింపును కూడా ఇచ్చారు. ఇవి రెండూ కలిపి 'ఐసు మిఠాయి' అనే అర్థం వచ్చేలా ఉంటాయి. ఈ విషయాన్ని 'డెయిలీ ఎన్‌కే' పత్రిక వెల్లడించింది. దక్షిణ కొరియా మరియు పాశ్చాత్య దేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే ఈ చర్యల వెనక ఉన్న ఉద్దేశమని తెలిపింది. ప్రస్తుతం ఉత్తర కొరియాలోని టూర్ గైడ్లకు, ముఖ్యంగా వాన్సన్ వంటి ప్రదేశాల్లో, మూడు నెలల శిక్షణా తరగతులు ప్రారంభించారు. శిక్షణలో భాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడేటప్పుడు ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త పడాలో చెప్పారని తెలుస్తోంది. అయితే, "ఇంగ్లిష్ లేకుండా పర్యాటకులతో ఎలా మాట్లాడాలో మాకు అర్థం కావడం లేదు" అంటూ గైడ్లు తలలు పట్టుకుంటున్నారు. కిమ్ చెప్పాక ఆదేశాలను అమలు చేయడం తప్ప వేరే మార్గం లేనందున, శిక్షణల్లో పాల్గొనాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. ఇటీవల 'ఎసుకిమో' అనే పదాన్ని వినగానే చాలామందికి ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాలో నివసించే ఎస్కిమో జాతి గుర్తొస్తోంది. కొత్త పేరు కూడా దానికి పోలికగా ఉండటంతో కొందరిలో గందరగోళం నెలకొంది. ఐస్‌క్రీమ్ మాత్రమే కాదు ఇంకా కొన్ని పదార్థాల పేర్లలోనూ మార్పులు చేశారు. ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమైన 'హాంబర్గర్' పేరు మార్చి, ఇప్పుడు 'డాజిన్–గోగి గియోపాంగ్'గా పిలవాలని ఆదేశించారు. దీనర్థం 'గ్రౌండ్ బీఫ్‌తో చేసిన రెండు బ్రెడ్ ముక్కలు'. అలాగే 'కారియోకీ మెషిన్ల' పేర్లు కూడా మార్చేశారు. దక్షిణ కొరియా పదాలు దేశంలో వినిపించకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# విమోచన కాదు.. విలీనమే

## సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు. దీనిని చిలువలు పలువలుగా చేసి బిజెపి రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందన్నారు. కమ్యూనిస్టులు ఆనాడు చూపిన తెగువ మరువలేనిదన్నారు. భారత్‌లో నిజాం యూనియన్ విలీనం అయ్యిందన్నది వాస్తవమని నారాయణ అన్నారు.

# మిస్టరీ మరణాలు గుట్టు తేలేనా

## అంతు చిక్కని ఆ నలుగురి మరణాలు

**తిరుపతి, సెప్టెంబర్ 16 :** తిరుపతి జిలలా పాకాల అడవిలో బయటపడిన మృతదేహాలు స్థానికంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకాల మండలం గాదంకి టోల్‌ప్లాజా సమీపంలోని అడవిలో 2 మృతదేహాలు లభ్యమైనట్లు– తెలిపారు. అయితే.. మృతదేహాల పక్కనే 2 గోతులు తీసి పూడ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు– పేర్కొన్నారు. ఆ రెండు గోతుల్లో చిన్నారుల మృతదేహాలు ఉన్నట్లు– అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను పాతిపెట్టిన చోట మంగళవారం తవ్వకాలు జరపనున్నట్లు– పోలీసులు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని పాకాల అడవిలో ఈనెల 14న మృతదేహాలను పోలీసులు గుర్తించారు. అందులో ఓ మృతదేహం పాండిచ్చేరికి చెందిన కలై సెల్వన్‌దే అని తేలింది. అదే ప్రదేశంలో లభించిన మృతదేహాలను అతడి వదిన జయమాలిని, ఆమె ఇద్దరు కుమార్తెలవని గుర్తించారు. నలుగురి మరణాలను హత్యలుగా పోలీసులు భావిస్తున్నారు. కాగా, మృతురాలు తన భార్య అంటూ.. వెంకటేశన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాకాల అడవిలో బాగా కుళ్లిన స్థితిలో మృతదేహాలు బయటపడ్డాయి. పశువుల కాపర్లు మృతదేహాలను చూసి, పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడుతుండగా, పక్కనే వస్త్రం కప్పి ఉన్న మహిళ శవం ఉంది. ఆ పక్కనే మరో రెండు గోతులు తీసి పూడ్చిపెట్టిన ఆనవాళ్లు కనిపించాయి. అందులో చిన్నారుల మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గుంతలు తవ్వేందుకు ఉపయోగించిన పార సమీప చెట్లపొదల్లో లభ్యం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే వారి మరణాలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.




## పాఠశాల నిర్వాహకులే విద్యాలయాలను మత్తు నిలయంగా మార్చుతున్నారు

- మేధా స్కూల్ లో అల్ప్రజోలం తయారీ..?
- మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు :
- సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధి మల్లికార్జున కాలనీ లోని మేధా స్కూల్ లో అల్ప్రజోలం అనే నిషేధిత మత్తు పదార్థం తయారు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మేధాస్కూల్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ధర్నా కార్యక్ర మానికి సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల నిర్వాహకుడు జయప్రకాష్ గౌడ్ పాఠశాలల్లోనే నిషేధిత మత్తు పదార్థాలు తయారు చేయడమనేది చాలా బాధాకరమని, విద్యాలయాన్ని అపవిత్రంగా మార్చిన ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలను చూస్తుంటే నేటి సమాజం ఎటు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, స్కూల్లో చదువుతున్న విద్యార్థులు 63 మందిని, ఆయా విద్యార్థులను తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేటు స్కూళ్లలో ఈ సంవత్సరం నష్టం పోకుండా చదివించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యమే పూర్తి బాధ్యత తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, జగన్, వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు

- ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం
- ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్
- జిల్లా ఎస్పీ నరసింహ




**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ,ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని,దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఆటోవాలా వేసూలుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరిగినది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆటోలకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు,ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను,ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు,స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉంటారు ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు అలర్ట్ అవుతారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు.దీని ద్వారా మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు,వృద్ధులకు,పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని తెలియజేశారు.ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు.ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్య పరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుస్తుంటారని అన్నారు. హాజరైన విద్యార్థులను, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ప్రయాణించే సమయంలో ఈ క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు.విద్యార్థులు దేశ భవిష్యత్తు అని భావితరాలని అన్నారు,ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ యువతను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో యువతే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలియజేశారు అని గుర్తు చేశారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి శక్తిని కోల్పోతున్నారని మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు.. డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్,ఎస్సై సాయిరాం పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబం ఛిన్నాభిన్నం

### జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ



**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకా రంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై విరుచు కుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడు ల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు నాడు కథనాలు వచ్చా యి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించారు. ఉగ్రవాదాన్ని స్వీకరిం చి.. దేశ సరిహద్దులను రక్షించుకునేం దుకు తాము ఢిల్లీ, కాబూల్, కాంద హార్‌లతో పోరాడామని మసూద్ ఇలియాస్ కశ్మీరీ ఓ కార్యక్రమంలో పేర్కొ న్నారు. ఇందుకోసం తాము అన్నింటినీ త్యాగం చేశామంటూ వ్యాఖ్యానించారు. మే 7న భారత దళాలు బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడుల్లో అజార్ కుటుంబం ముక్కలైపోయిందని అంగీకరించారు. ఈసందర్భ ంగా భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను ఇలియాస్ వివరంగా పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవికంగా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతీకారంగా భారత ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టి.. పాక్‌కు బుద్ధి చెప్పింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సబాన్‌పై కూడా భారత సైన్యం విరుచుకుపడింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్ క్వార్టర్‌గా పేర్కొంటారు. ఆ భవనాన్ని మసూద్ తన ఇంటిగా వినియోగిస్తున్నాడు. భారత్ ఆర్మీ చేసిన దాడుల్లో మసూద్ కుటుంబానికి చెందిన 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ట్రంప్‌ను తప్పుదోవ పట్టిస్తోన్న పుతిన్

### జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు



**యూఎస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను తప్పుదోవ పట్టించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రయత్నిస్తున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యలు చేశారు. కొత్త ఆంక్షలు విధించకుండా ఆలస్యం చేసేలా చేస్తున్నారని అన్నారు. రాజధాని కీవ్‌లో ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. "అలస్కాలో ట్రంప్‌తో జరిగిన సమావేశం నుంచి పుతిన్ లబ్ధి పొందారు. మాతో జరుగుతోన్న యుద్ధంలో ఆయనకు ఎదురుదెబ్బలు తగలాల్సి ఉంది. కానీ అందుకు బదులుగా ఆయన ట్రంప్‌తో ఫొటోలు దిగారు. చర్చలు జరిపారు. ఆంక్షలను తప్పించుకునేందుకు పుతిన్ చేయాల్సిందంతా చేస్తున్నారు. ట్రంప్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆంక్షలు విధించడాన్ని ఇలా వాయిదా వేస్తుంటే.. ఎలాంటి పరిస్థితికైనా సిద్ధం అయ్యేందుకు రష్యాకు సమయం ఇచ్చినట్టే అవుతుంది. ఆయనకు బలవంతపు చర్యలు మాత్రమే అర్థమవుతాయి. యుద్ధాన్ని ముగిం చేందుకు ఇప్పుడు కఠిన చర్యలు అవసరం" అని జెలెన్‌స్కీ అన్నారు. ఇదిలాఉంటే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయడంతోపాటు, చైనాపై సుంకాలు విధించినప్పుడే ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగుస్తుందని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందించారు. ఆ చర్యలు అర్థం చేసుకోదగినవని పేర్కొన్నారు. అయితే ఐరోపా దేశాలు, ఇతర భాగస్వాములు ఆంక్షలు విధించేవరకు ట్రంప్ ఎదురుచూడకూడదన్నారు. సొంతంగా ఆంక్షలు విధించగల అమెరికా.. ఆ దిశగా త్వరగా స్పందించాలని సూచించారు. కాగా.. నాటో దేశం పోలండ్‌లో గతవారం రష్యా డ్రోన్లు చక్కర్లు కొట్టడం కలకలం రేపింది. వాటిని నాటో సాయంతో తాము కూల్చేశామని ఆ దేశం ప్రకటించిం ది. అయితే తాము ఆ దేశాన్ని లక్ష్యంగా చేసుకోలేదని రష్యా వివరణ ఇచ్చింది. కొన్ని డ్రోన్లు.. జామ్ అయి దారి తప్పాయని, అవి పోలండ్‌లోకి వెళ్లాయని రష్యా మిత్ర దేశం బెలారస్ పేర్కొంది. ఇలా పోలండ్‌పై దాడి చేసినప్పటికీ కూడా పశ్చిమదేశాలు ఎలాంటి ఆంక్షలు విధించకపోవడంపై జెలెన్‌స్కీ నిరాశ వ్యక్తంచేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని ఇటీవల జెలెన్‌స్కీ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కొన్ని రోజుల క్రితం షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ తియాంజెన్‌లో చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై ఈవిధంగా స్పందించారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్

- హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్" ను ప్రారంభించిన 12(టి) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్
- హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం






**నిజామాబాద్, సెప్టెంబర్ 16, రాజముద్ర న్యూస్ :** హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని 12(టి) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. మంగళవారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫొటో ఎగ్జిబిషన్ ను 12(టి) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫొటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ...ఈ ఎగ్జిబిషన్ లో నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫొటోలను ఏర్పాటు చేశామన్నారు. బైరాన్ పల్లి ఘటన, పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఆపరేషన్ పోలో వంటి ప్రధాన ఘట్టాలను వివరించే ఫొటోలు కూడా ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 18 వరకు కొనసాగుతుందన్నారు.

**బహుమతులు ప్రధానం :**

హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపర్డెంట్ కే జనార్దన్ రెడ్డి, జిల్లా యువజన ఆఫీసర్ శైలీ బెల్లాల్, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం రామ స్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో పేదల ఇండ్లపై బుల్డోజర్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన బాధితులు
- తమ ఇల్లు కూలిస్తే చస్తామంటూ.. పెట్రోల్ పోసుకున్న యువకుడు..
- అధికార పార్టీ నాయకులు 3 లక్షలు డిమాండ్ చేస్తున్నారని బాధితుల ఆరోపణ..



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ సర్వే నెం 199 వీకర్ సెక్షన్ కాలనీ లో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణం పేరిట చేపట్టిన పేదల ఇండ్ల కూల్చివేతలు ఉద్రిక్తతకు దారితీసింది. గత 25 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని మాకు ఈ చిన్నపాటి రేకుల ఇల్లే జీవనాధారం అని, ఆటో నడిపించుకుంటూ, కూలి పని చేసుకుని కాలం వెళ్లదీస్తున్నాం. మా ఇంటిని కూల్చొద్దంటూ బాధితురాలు ఐశ్రత్ బేగం, మొహమ్మద్ గౌస్ ల కుమారుడు షానవాజ్ పెట్రోల్



పోసుకొని..చస్తామంటూ.. హెచ్చరించారు. స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్, కరీం లు మావద్ద రూ. 3లక్షలు డిమాండ్ చేశారని మాకు అంత స్తొమత లేదని కాళ్ళ పట్టుకున్న కనికరించలేదని బాధితులు ఆరోపించారు. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో మాపై కుట్రపూరితంగా తప్పుడు సమాచారం ఇచ్చి మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులను ఉసిగొల్పి నిల్వ నీడ లేకుండా చేయడం దుర్మార్గమని వాపోయారు. పేదవారిపైనే మీ ప్రతాపమా అంటూ తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## మహిళా అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

### బంగారు ఆభరణాలు

**అస్సాం :** అస్సాంకు చెందిన సివిల్ సర్వీస్ అధికారిణి నుపుర్ బోరాను పోలీసు లు అరెస్టు చేశారు. భూ కుంభకోణానికి సంబంధించి ఆరోపణల నేపథ్యంలో ఆమె ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈక్రమంలో ఆమె ఇంట్లో నోట్ల కట్టలు, బంగారుఆభరణాలు లభ్యమయ్యాయి. ముఖ్యమంత్రి ప్రత్యేక విజిలెన్స్ సెల్ అధికారుల బృందంలో నుపుర్ బోరా పని చేస్తున్నారు. గువాహటికి చెందిన ఆమెపై భూ కుంభకోణానికి సంబంధించి ఆరోపణలు ఉన్నాయని సీఎం హిమంత బిశ్వశర్మ ఆరోపించారు. బార్పేట్ జిల్లాలో సర్కిల్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు డబ్బుకు బదులుగా భూమిని లంచంగా తీసుకున్నట్లు తేలిందన్నారు. దీంతో గత ఆరు నెలలుగా ఆమెపై నిఘా ఉంచినట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే సోమవారం ఆమె ఇంటితో సహా మరో మూడు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సోదాల్లో రూ.90లక్షల నగదుతో పాటు రూ.కోటి విలువైన బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఆమెను అరెస్టు చేసి విచారిస్తున్నట్లు వెల్లడించా రు. కాగా.. సోదాల్లో దొరికిన డబ్బుతో పాటు నుపుర్ ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సీఎం విజిలెన్స్ ఎస్పీ రోజీ కలిత మాట్లాడుతూ.. ఈ కేసుపై పూర్తి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. నుపుర్‌పై చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, దర్యాప్తులో మరిన్ని బయటపడతాయని వెల్లడించారు. కాగా.. బార్పేట్‌లో ఆమెకు సహాయకుడిగా పనిచేసిన లాట్ మండల్ సురాజిత్ డేకా నివాసంలో కూడా అధికారులు సోదాలు చేశారు. ఇతడిపై కూడా భూ కుంభకోణం ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్..

### డెహ్రాడూన్‌ను ముంచెత్తిన వరదలు



**ఉత్తరాఖండ్ :** ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హెూటళ్లు దెబ్బతిన్నాయి. రహదారులపైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకరస్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

# దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు

**మంబయి:** భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికా ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు తగ్గిస్తుందన్న అంచనాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు రాణించాయి. ఆసియా మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలు, డాలరుతో రూపాయి మారకం విలువ బలపడడం కూడా కలిసొచ్చింది. దీంతో ఒకరోజు స్వల్ప విరామం తర్వాత సూచీలు మళ్లీ లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 25,200 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,852.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,785.74) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 82,443.48 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 594.95 పాయింట్ల లాభంతో 82,380.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 169.90 పాయింట్ల లాభంతో 25,239.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.28 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3697 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.









## మదర్ డెయిరీ ఉత్పత్తుల ధరల తగ్గింపు

మదర్ డెయిరీ పాలధరను తగ్గిస్తూ నిర్ణయం తీసుకొంది. దీంతోపాటు పలు రకాల ఉత్పత్తుల రేట్లను కూడా కుదించింది. సెప్టెంబర్ 22 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. జీఎస్టీ (లో మార్పులకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకొంది. తమ ఉత్పత్తులు కొత్త జీఎస్టీ లో జీరో ట్యాక్స్ లేదా 5% పన్ను పరిధి లోకి వస్తుందని పేర్కొంది. పనీర్, వెన్న, జున్ను, నెయ్యి, మిల్క్‌షేక్, ఐస్‌క్రీమ్ ధరలు కూడా తగ్గినట్లు పేర్కొంది. ఉదాహరణకు 500 గ్రాముల వెన్న ప్యాకెట్ ధర రూ.305 నుంచి రూ.285కు చేరింది. బటర్‌స్కాచ్ కోన్ ఐస్‌క్రీమ్ ధర రూ.35 నుంచి రూ.30కు తగ్గింది. ఇక రోజువారీ పాలప్యాకెట్ల ధర కూడా తగ్గింది. లీటర్ టోన్డ్ టెట్రా ప్యాక్ ధర రూ.77 నుంచి రూ.75కు చేరింది. ఇక ఎఫ్రీడే పాలీ ప్యాక్ మిల్క్ ఎప్పట్లానే జీఎస్టీ మినహాయింపులు కొనసాగుతాయి. జీఎస్టీ పన్ను మినహాయింపు లబ్ధిని 100 శాతం వినియోగదారులకు బదలాయిస్తున్నట్లు కంపెనీ ఎండీ మనీష్ బందిలిష్ వెల్లడించారు.

## మెట్లు ఎక్కేందుకు ఆయాసపడుతున్నా : ఉసేన్ బోల్ట్




పరుగుల యోధుడు.. ట్రాక్‌పై చిరుతలా పరుగెత్తుతూ గతంలో రికార్డుల మోత మోగించిన ఉసేన్ బోల్ట్ ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పరుగెత్తే వ్యక్తిగా ఘనత సాధించిన ఆయన.. ఇప్పుడు మెట్లు ఎక్కేందుకే ఆయాసపడుతున్నాడట. టోక్యోలో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ను వీక్షించేందుకు వచ్చి న బోల్ట్.. ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం రన్నింగ్‌కు దూరంగా ఉన్నానని, ఎక్కువ సమయం ఇంటికే పరిమితమైనట్లు చె ప్పాడు. "పిల్లలు స్కూల్‌కు వెళ్లే సమయా నికి నిద్రలేస్తా. ఒక్కోసారి మంచి మూడ్‌లో ఉంటే వర్కౌట్ చేస్తా. పిల్లలు స్కూల్ నుంచి వచ్చే వరకు ఇంట్లోనే సిరీస్ చూస్తూ కూర్చుంటా. ఆ తర్వాత పిల్లలతో కొద్దిసేపు కాలక్షేపం చేస్తా. జిమ్ అంతగా ఇష్టం లేనప్పటికీ చేస్తుంటా. కొంతకాలంగా దీనికి దూరంగా ఉంటున్నా. ఇక రన్నింగ్ మొదలుపెట్టాలి. ఎందుకంటే.. మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసపడుతున్నా. మళ్లీ రన్నింగ్ ప్రారంభిస్తే.. తిరిగి శ్వాస సరిగ్గా తీసుకోవడం మెరుగుపడుతుందని అనిపిస్తుంది" అని బోల్ట్ వివరించాడు. జమైకాకు చెందిన ఈ దిగ్గజ స్ప్రింటర్.. ఎనిమిది సార్లు ఒలింపిక్స్ బంగారు విజేతగా నిలిచాడు.




## టీమ్‌ఇండియా నూతన స్పాన్సర్ అపోలో టైర్స్

భారత క్రికెట్‌జట్టు కొత్త జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ నిలిచింది. వీరు 2027 వరకు స్పాన్సర్ షిప్ హక్కులను దక్కించుకున్నారు. ఇంతకు ముందు డ్రీమ్ 11 టీమ్‌ఇండియా స్పాన్సర్‌గా వ్యహహరించింది. ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో డ్రీమ్ 11 ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టీమ్‌ఇండియా జెర్సీ స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్‌లో పాల్గొంటోంది. తాజాగా అపోలో టైర్స్ స్పాన్సర్‌గా నిలిచిన నేపథ్యంలో ఆ సంస్థ బీసీసీఐకు మ్యాచ్‌కు రూ.4.5 కోట్లు చెల్లించనుంది. ఇంతకు ముందు డ్రీమ్ 11 మ్యాచ్‌కు రూ. 4 కోట్లు ఇచ్చేది. భారత క్రికెట్‌లో ఇటీవల కాలంలో అత్యంత లాభదాయకమైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాల్లో ఇది ఒకటిగా నిలిచింది.

# భారత్, పాక్ మ్యాచ్..

## ఒకప్పుడు ఉప్పెన.. ఇప్పుడు చప్పన



టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ.. ఆసియా కప్‌లో భాగంగా జరిగిన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ మీద ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. తాను మ్యాచ్‌ను మొదటి 15 ఓవర్లు మాత్రమే చూశానని, తర్వాత ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ వీక్షించానని అన్నాడు. పాకిస్థాన్ జట్టులో నాణ్యత కొరవడిందని, ఆ టీమ్ అసలు భారత్‌కు కనీసం పోటీ కూడా ఇవ్వలేదని దాదా అభిప్రాయపడ్డాడు. 'పాకిస్థాన్ అసలు ఏ దశలోనూ మ్యాచ్‌లో పోటీ ఇవ్వలేదు. అసలు ఆ జట్టులో నాణ్యమైన ఆటగాళ్లే లేరు. టీమ్‌ఇండియా మాత్రం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజాలు లేకుండానే టోర్నీలో రాణిస్తోంది. ఆసియా కప్‌లో టీమ్‌ఇండియా.. పాకిస్థాన్‌తోపాటు మిగతా అన్ని జట్ల కంటే కూడా ఎంతో ముందంజలో ఉంది. భారత్ ఎప్పుడూ బెస్ట్ టీమ్' అని సౌరభ్ గంగూలీ ఓ వార్తాసంస్థతో అన్నాడు. పాకిస్థాన్‌పై టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించడం తనకు పెద్దగా ఆశ్చర్యాన్ని కలిగించలేదని, దీన్ని తాను ముందే ఊహించానని దాదా అన్నాడు. 'నేను ఈ మ్యాచ్‌ను చూసి పెద్దగా ఆశ్చర్యపోలేదు. నేను నిజానికి మ్యాచ్‌ను మొదటి 15 ఓవర్లు చూసి, తర్వాత.. ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్‌ను చూశా' అని పేర్కొన్నాడు. అలాగే టీమ్‌ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌లు అంటే ఈ మధ్య అంత ఉత్కంఠ ఏమీ ఉండటం లేదని, చప్పగా సాగుతున్నాయని అన్నాడు. 'భారత్‌కు పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వడం లేదు. మ్యాచ్‌లన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌ల కంటే, భారత్.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక మ్యాచ్‌లు ఆసక్తిగా ఉంటున్నాయి. ఆఖరుకు భారత్.. అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్నాయి. నాకు తెలిసి ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌లకు అంత హైప్ అవసరం లేదు. ఇప్పుడంతా వన్‌వే ట్రాఫిక్' అని సౌరభ్ గంగూలీ కుండబద్దలు కొట్టినట్లు తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

# మనీలాండరింగ్ కేసు..

## సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు



**ఢిల్లీ:** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూ సూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీ ల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించను ంది. ఈ కేసులో ఇప్పటివరకు ము గ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌న కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు దండుకొని పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోం ది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.





## మరో రెండుసార్లు ఆర్‌బీఐ రేట్ల కోత

**ముంబయి:** ఈ ఏడాది అంచనాలకు మించి ఆనందాన్ని ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ఆ సంతోషాన్ని మరికొంత కాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. అక్టోబర్, డిసెంబర్‌లో మరోరెండుసార్లు వడ్డీరేట్లలో కోత విధించొచ్చని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక అంచనా వేసింది. ఈ ఏడాది ఇంకా రెండు విడతల్లో జరగనున్న ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు (0.5శాతం) తగ్గించే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ అంచనావేసిన 4 శాతం కంటే దిగువనే నమోదుకావొచ్చని నివేదిక పేర్కొంది. ఆ నేపథ్యమే రానున్న రెండు సమీక్షల్లో కేంద్రబ్యాంక్ వడ్డీ రేట్లు తగ్గించేందుకు వీలు కల్పించనుందని వెల్లడించింది. అలాగే ఇటీవలి జీఎస్టీ సంస్కరణలతో ధరలు తగ్గుతుండటం ఇందుకు దోహదం చేయనుంది. మరో పక్క వడ్డీ రేట్లకు సంబంధించి అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈనెల 17న నిర్ణయం ప్రకటించనుంది. ఈసారి రేట్ల కోత ఉండనుందని అంచనాలున్నాయి. దానిని కూడా ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకో నుందని తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశం లో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1% తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. మోర్గాన్ స్టాన్లీ అంచనా ప్రకారం రెండు విడతల్లో 50 బేసిస్ పాయింట్లు తగ్గితే.. రెపో రేటు 5శాతానికి తగ్గే అవకాశాలు ఉంటాయి. ఈ రేటు ఆధారంగా బ్యాంకులు గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్ల సవరిస్తాయి. ఆర్‌బీఐ కల్పించిన ప్రయోజనాన్ని బ్యాంకులు పూర్తిగా తమ ఖాతాదార్లకు బదలాయిస్తే, సామాన్యులకు ఆయా రుణాలపై నెలవారీ కిస్తీల భారం తగ్గుతుంది.

## సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కోసం కొత్త ఏఐ మోడల్..

### జీపీటీ-5 కోడెక్స్‌ను లాంచ్ చేసిన ఓపెన్‌ఏఐ




ప్రపంచవ్యాప్తంగా చాట్‌జీపీటీ ద్వారా వినియోగదారులను ఆకట్టుకున్న ఓపెన్ ఏఐ సంస్థ కృత్రిమమేధ రంగంలో మరో ముందడుగు వేసింది. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేకంగా జీపీటీ-5 కోడెక్స్ అనే ఏఐ మోడల్‌ను విడుదల చేసింది. ఇది కోడ్‌ను రాయడం, లోపాలు గుర్తించడం, డీబగ్ చేయడం, సమీక్షించడం వంటి పనులను ఇంటరాక్టివ్‌గా లేదా స్వతంత్రంగా చేయగలదు. దీర్ఘకాలిక ప్రాజెక్టులపై పనిచేసేలా దీన్ని రూపొందించారు. కోడెక్స్ టూల్స్, గిట్‌హబ్, క్లౌడ్, చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫాంల్లో ఇది అందుబాటులో ఉండనుందని సంస్థ తెలిపింది. కోడెక్స్ సామర్థ్యాల గురించి ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ మంగళవారం ట్వీట్ చేశారు. ఈ కొత్త మోడల్‌ను ఇప్పటికే 40 శాతం మంది వాడుతున్నారని, ఇవాళ వారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులను మొదటినుంచి నిర్మించడం, కొత్త ఫీచర్లు జోడించడం, బగ్‌లు సరిచేయడం, ఇతరుల కోడ్‌ను పరిశీలించడం వంటి పనులను ఈ మోడల్ చేయగలదని ఓపెన్‌ఏఐ పేర్కొంది. దీర్ఘకాలిక ప్రాజెక్టులపై గంటలతరబడి స్వతంత్రంగా పనిచేస్తూ, కోడ్‌ను టెస్ట్ చేస్తూ, మెరుగులు దిద్దుతూ సరైన ఫలితం వచ్చేలా పనిచేస్తుందని తెలిపింది. చిన్న చిన్న పనుల విషయంలో అయితే ఇంకా వేగంగా స్పందిస్తుందని పేర్కొంది. కోడ్‌లో కీలకమైన తప్పులు సమస్యగా మారకముందే గుర్తించగల సామర్థ్యం ఈ మోడల్‌కు ఉందని ఓపెన్‌ఏఐ తన బ్లాగ్‌పోస్ట్‌లో తెలిపింది. ఓపెన్ సోర్స్ ప్రాజెక్టులపై చేసిన పరీక్షల్లో దీని సూచనలు మునుపటికంటే మరింత కచ్చితంగా, ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొంది.

#### కోడెక్స్ టూల్స్‌లో కొత్త ఫీచర్లు

పాత కోడెక్స్ టూల్ జీపీటీ-3 ఆధారంగా పనిచేస్తుంది. ఇప్పుడు జీపీటీ-5 కోడెక్స్‌తో కమాండ్‌లైన్ ఇంటర్‌ఫేస్‌లో ఫొటోలు జత చేయడం, టు-డూ లిస్టుతో ప్రోగ్రెస్ ట్రాక్ చేయడం, వెబ్ సెర్చ్ వంటి టూల్స్ వాడుకోవచ్చు. ఐడీఈ ఎక్స్‌టెన్షన్ ద్వారా వేగంగా కోడింగ్ చేయడానికి అనువైన యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ అందుబాటులోకి తీసుకొచ్చింది. కమాండ్‌లైన్ టూల్, ఐడీఈ ఎక్స్‌టెన్షన్, క్లౌడ్, గిట్‌హబ్, చాట్‌జీపీటీ ఐఓఎస్ యాప్‌లో జీపీటీ-5 కోడెక్స్‌ను వాడుకోవచ్చని సంస్థ వెల్లడించింది. డెవలపర్లు ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు మార్చుకున్నా సమాచారం కోల్పోకుండా ప్రాజెక్టులను కొనసాగించొచ్చని తెలిపింది. చాట్‌జీపీటీ ప్లస్, ప్రో, బిజినెస్, ఎడ్యూ, ఎంటర్‌ప్రైజ్ ప్లాన్లలో ఇది అందుబాటులో ఉంది. జీపీటీ-5 కోడెక్స్ పూర్తిగా కోడింగ్ పనుల కోసం మాత్రమే రూపొందించారని, సాధారణ వినియోగం కోసం కాదని ఓపెన్‌ఏఐ స్పష్టంచేసింది. దీనిద్వారా డెవలపర్లు సమయం ఆదా చేసుకోవడమే కాకుండా, తప్పులు తగ్గించి, మెరుగైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధిపై దృష్టిపెట్టగలరని ఓపెన్‌ఏఐ తెలిపింది.

# స్విగ్గీ, జొమాటో యూజర్లకు షాక్..

## ఫుడ్ డెలివరీ మరింత భారం

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలు మరింత ప్రియం కానున్నాయి. స్విగ్గీ, జొమాటో, మ్యాజిక్‌పిన్ వంటి సంస్థల ఛార్జీలు మరింత పెరగనున్నాయి. పండగల సీజన్ వేళ ఇప్పటికే ఆయా సంస్థలు తమ ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచాయి. దీనికితోడు ఈనెల 22 నుంచి డెలివరీ ఛార్జీలపై 18% జీఎస్టీ వర్తించనుండడంతో వినియోగదారులపై అదనపు ధరల భారం పడనుంది. ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌కు సంబంధించి రెండు రకాల జీఎస్టీ ఛార్జీలు వర్తిస్తాయి. ఒకటి మనం ఆర్డర్ చేసే ఆహారంపై. రెండోది డెలివరీకి సంబంధించినది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసే ఆహారంపై ప్రస్తుతం 5 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. 2022 జనవరి నుంచి ఇది అమల్లో ఉంది. సెప్టెంబర్ 22 నుంచి డెలివరీ ఫీజు పైనా 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం సదరు ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారుడి నుంచే వసూలు చేస్తాయి.

### భారం ఎంత?

- ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు ఒకప్పుడు డెలివరీ ఛార్జీ మాత్రమే వసూలు చేసేవి. విస్తృతంగా వాడుకలోకి వచ్చాక తమ లాభదాయకతను పెంచుకునేందుకు ప్లాట్‌ఫామ్ ఫీజు విధానాన్ని ప్రవేశపెట్టాయి. తొలుత రూ.2 నుంచి ప్రారంభించిన ఆయా సంస్థలు తర్వాత రూ.5, 10కి చేర్చాయి. తాజాగా మరోసారి తమ తమ ఛార్జీలను సవరించాయి.




- ఎంపిక చేసిన మార్కెట్లలో ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.15 (జీఎస్టీతో కలిపి) స్విగ్గీ పెంచింది. జొమాటో సైతం ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.12.50 (జీఎస్టీని మినహాయించి) చేసింది. మ్యాజిక్‌పిన్ కూడా ప్రతి ఆర్డరుపై ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.10కి చేర్చింది. ఫలితంగా ఆన్‌లైన్‌లో ఆహారాన్ని కొనుగోలు చేసేవారు గతంకంటే ఎక్కువ చెల్లించాలి.
- డెలివరీ ఛార్జీలపై ఇకపై కొత్తగా విధించనున్న 18% జీఎస్టీతో జొమాటో వినియోగదారులపై ఆర్డరుకు రూ.2 చొప్పున, స్విగ్గీ కొనుగోలుదార్లపై రూ.2.6 చొప్పున భారం పడే అవకాశం ఉంది. అంటే ఒకప్పుడు రూ.10 ప్లాట్‌ఫామ్ ఫీజుగా చెల్లించినవారు.. పెరిగిన జీఎస్టీ, ప్లాట్‌ఫామ్ ఫీజు కారణంగా మరో 5-7 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.



## ట్రేడ్‌డీల్ దిశగా.. చర్చలు ప్రారంభించిన భారత్-అమెరికా

వాణిజ్య ఒప్పందం కోసం భారత్-అమెరికా మళ్లీ చర్చలు ప్రారంభించాయి. మంగళవారం దిల్లీలోని వాణిజ్య భవన్‌లో ఈ చర్చలు జరుగుతున్నాయి. వీటికోసం సోమవారం రాత్రి అమెరికా ప్రతినిధి బ్రెండెన్ లించ్ భారత్‌కు వచ్చారు. మన తరఫున వాణిజ్యశాఖకు చెందిన సీనియర్ అధికారి రాజేశ్ అగర్వాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులో విదేశాంగశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. భారత వస్తువులపై 50% సుంకాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన తర్వాత, ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పంద చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవల భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే దానికి మోదీ బదులిచ్చారు. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానన్నారు. ఆ నేపథ్యంలో లించ్ మన దేశానికి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఇరుదేశాల ప్రతినిధులు ఐదుమార్లు చర్చించారు. ఆరో రౌండ్ కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ఎఫెక్ట్‌తో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటిదశను ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ మధ్య పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాజముద్ర www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం తెలుగు దిన పత్రిక

# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

## జత కుదరిందంటూ మూవీ టాక్



జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హ(్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్వీన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం బ్రహ్మ రాక్షస్‌అనే వర్కింగ్ టైటిల్ వినిపిస్తోంది. అయితే, టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న హనుమాన్ సీక్వెల్ జై హనుమాన్ పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్ కాంతార ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.



# నా బిగ్గెస్ట్ క్రష్ ఆయనే..

## హీరోయిన్ రుక్మిణి వసంత్ కామెంట్స్ వైరల్

ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అనతికాలంలోనే ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్‌లో రుక్మిణి వసంత్ ఒకరు. 'సప్త సాగరదాచే ఎల్లో: సైడ్ ఏ' సినిమాతో కన్నడతో పాటు తెలుగులో కూడా పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ అమ్మడు.. ప్రజెంట్ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తుంది. ఇందులో 'కాంతార-2'తో పాటు టాక్సిక్ వంటి పాన్ ఇండియా సినిమాలు ఉన్నాయి. స్టార్ హీరో యశ్ నటిస్తున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్, వెంకట్ కె నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్ హీరో యశ్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'నా బిగ్గెస్ట్ క్రష్ యశ్. నా కళ్లు ఎప్పుడు ఆయన్ని వెతుకుతూ ఉంటాయి. కేజీఎఫ్ నుంచి ఆయన అందరికి తెలుసు. కానీ అంతకు మందు నుంచే నాకు యశ్ అంటే చాలా ఇష్టం. ఆయనతో వర్క్ చేయడం నిజంగా సంతోషంగా అనిపిస్తుంది' అని తెలిపింది రుక్మిణి

# మళయాల స్టార్ మోహన్‌లాల్ వృషభ


## 18న విడుదల కానున్న టీజర్



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం వృషభ. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా కథ పురాణాల నేపథ్యంలో, తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగపూరిత పోరాటంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నంద కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్నారు.

# ఓజి విడుదలకు ముందే సెన్సేషన్

## ఆస్ట్రేలియా, అమెరికాలో భారీగా బుకింగ్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఓజిపై క్రేజు రోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. టీజర్, గ్లింప్స్, పోస్టర్లు, పాటలు అంటూ వచ్చిన ప్రతి అప్డేట్‌కి భారీ రెస్పాన్స్ రావడం చూస్తుంటే, ఈ సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్‌లో ఉందో స్పష్టమవుతోంది. తెలుగులోనే కాకుండా, విదేశాల్లోనూ క్షఏ ఫీవర్ జోరుగా నడుస్తోంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ మెల్‌బోర్న్ థియేటర్‌లో టికెట్లు నిమిషాల్లోనే సేల్ కావడం సినిమాపై భారీ అంచనాలను స్పష్టం చేస్తోంది. డిమాండ్ పెరగడంతో థియేటర్ యాజమాన్యం అదనపు షోలు ఎ÷-లాన్ చేస్తోంది. ఓ తెలుగు సినిమా అంత త్వరగా విదేశాల్లో టికెట్లు అమ్ముడవడం చాలా అరుదైన విషయమే. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అక్కడి తెలుగు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఓ రేంజ్‌లో వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఇండియాలోనూ సినిమాపై మాస్ లెవెల్‌లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకి భారీ రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం మేరకు ట్రైలర్‌ను సెప్టెంబర్ 18 లేదా 20న విడుదల చేయనున్నారు. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం ట్రైలర్ కట్ మీద పూర్తి ఫోకస్ పెడుతున్నాడట. ఈ మూవీని అత్యాధునిక టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. ట్రైలర్ నుంచి థియేటర్ రిలీజ్ వరకూ ప్రమోషనల్ స్ట్రాటజీ అంతా పక్కా ప్లాన్‌తో చేస్తున్నారు. సెప్టెంబర్ 25 వరల్డ్‌వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తూ రిలీజ్ చేయడం, సినిమాకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ దసరాకి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది.

# కూలీ ఓఎస్‌టి విడుదల

రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున విలన్ పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా నుంచి పాటలతో పాటు వీడియోలను ఒక్కొక్కటిగా యూట్యూబ్ వేదికగా వదులుతున్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ ఒకిజినల్ సౌండ్ ట్రాక్ విడుదల చేశారు.



# ఓజికి హైప్

## ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్

టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. ఓజి. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు మిగతా ప్రధాన నటీనటులు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమా పాన్‌ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు చేస్తున్నారా అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీమ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీరిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.

# మిరాయ్..మహాబలుడు కాపీయా?

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన మిరాయ్ సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు మిరాయ్ రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ÷-వట్ చేస్తూ.. మిరాయ్ సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన మహాబలుడు సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com